


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 10 ఆగస్టు 2025 - పేజీలు 8


# ఉచిత శిక్షణ కాదు.. మహిళల ఆర్థిక రక్షణ

- కుట్టుశిక్షణతో కుటుంబాలకు ఆర్థిక దన్ను
- శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ
- నియోజకవర్గంలో 420 మందికి ఉచిత శిక్షణ
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాల ప్రారంభం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మహిళల జీవనోపాధి మెరుగుపరిచి, ఆర్థికాభివృద్ధికి బాటలు పరుస్తున్నామని, ఇది కేవలం కుట్టుశిక్షణ మాత్రమే కాదని, వారి జీవితాలకు రక్షణ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో లాల్ జాన్ బాషా షాదీఖానా, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, జానీ కాలనీలో ఎలిమెంటరీ పాఠశాల్లో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి పుట్టు శిక్షణ ప్రతి కేంద్రంలో ఉదయం 70 మంది, సాయంత్రం 70 మంది చొప్పున మొత్తం 420 మందికి శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళలను మహరాణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో అడుగులు వేస్తున్నామని తెలిపారు. డ్వాక్రా సంఘాలకు రుణాలిచ్చి వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది మహిళలు తమ కుటుంబాలను చక్కదిద్దుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. 90 రోజుల శిక్షణ అనంతరం ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని, తద్వారా వారి కాళ్లపై నిలదొక్కుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. వెనుకబడిన వర్గాల మహిళకు ప్రాధాన్యమిచ్చామని, వారి కుటుంబాలకు వెన్నుదన్నులా నిలుస్తామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధికి, సంక్షేమానికి సమాన స్థాయిలో ప్రాధాన్యమిస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబ పరిస్థితి మెరుగుపడుతుందని చెప్పారు. కుటుంబంలో మహిళ ఆదాయం వారి జీవితాలను మారుస్తుందని, పిల్లల ఉజ్వల భవితను బాటలు పరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజా మాస్టర్, చిట్టాబత్తిని చిట్టిబాబు, డిప్యూటీ మేయర్ సజీలా, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, కార్పొరేటర్స్ చీష్టి, యల్లావుల అశోక్, మీరావాలి, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం, క్లస్టర్ ఇంచార్జ్ హఫీజ్, SSP జాదా, అన్వర్, ఫహీముల్లా, ముక్రం, బాబు, ఖాసిం, యాసీన్, సాదిక్, రిజ్వాన్, ప్రతాప్, సమద్, జమీర్ పాల్గొన్నారు.

## పలువురు తెదేపా నాయకులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే మాధవి



గుంటూరు, మేజర్ న్యూస్ : రక్షా బంధన్ ను పురస్కరించుకుని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, టీడీపీ నాయకులు పెమ్మసాని రవిలకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే గళ్ళా మాధవి శనివారం రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. రక్షా బంధన్ ను పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గల్లా మాధవి, సోదరభావంతో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,మేయర్ కోవెలమూడి రవీంద్ర, టీడీపీ నాయకులు పెమ్మసాని రవిలకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి వారికి సంప్రదాయబద్ధంగా తిలకం దిద్ది, శుభాకాంక్షలు తెలియజేశారు..

## పల్నాడులో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం





**విద్యా ప్రతిభకు పురస్కారం**

**పల్నాడులో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం**

**విద్యా ప్రతిభకు పురస్కారం**

పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య: పల్నాడు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం-2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిధ గిరిజన సంఘ నాయకులు, జిల్లాలోని గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ వేడుకలను విజయవంతం

మిగతా 3లో..

## రోటరీ సేవా కార్యక్రమాలు అభినందనీయం




**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ మెంబర్షిప్ డిసిగ్నేటెడ్ డే పురస్కరించుకుని రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని క్లబ్ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు వీధులలో కొనసాగింది. ర్యాలీలో రోటరీ క్లబ్ లో సభ్యులుగా చేరాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ పాల్గొని రోటరీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. పోలియోను ప్రపంచ వ్యాప్తంగా పారదోలాలని, ప్రతి మహిళ ఆర్థిక స్వావలంబన కోసం మిషన్లు వారికి అవసరమయ్యే పనిముట్లు అందించటం, విద్యార్థులకు అవసరమైన సైకిల్లు ఇవ్వడం, మరియు క్యాన్సర్ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు గురించి వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి గుమ్మడి వెంకట నారాయణ, కోశాధికారి వెంపటి హరిప్రసాద్, మెంబర్షిప్ చైర్ మల్లాది అర్జున్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మద్యపానం, డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం






**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** పట్టణంలోని మాస్టిన్ పేటలో మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే స్వల్పకాలిక దీర్ఘకాలిక ప్రభావం, నష్టాలపై కేర్ అనే అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎక్సైజ్ సి ఐ మాట్లాడుతూ ఈ డ్రగ్స్ ,మత్తు పదార్థాల వినియోగం వలన మానవ శరీరంలోని అన్ని వ్యవస్థలు దెబ్బతింటాయని ముఖ్యంగా కాలేయం, మెదడు, గుండె వంటి ప్రధాన అవయవాలు రోగగ్రస్తమవుతాయని, క్యాన్సర్ , మధుమేహం ,రక్తపోటు, వంధ్యత్వం, అల్సర్లు వస్తాయని ఉద్రేకాలు అదుపుతప్పి కోపం,చిరాకు, అసహనం వంటి మానసిక రుగ్మతలు రావడం ఏకాగ్రత లోపించడం , నిద్రలేమి,మతిమరుపు వంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. ఆర్థికంగా చితికి పోవడం వలన అప్పులు పాలు కావడం,దొంగతనాలకు పాల్పడడం నేరాల్లో ఇరుక్కుని జైలు పాలు కావడం ఇలా అనేక శారీరక, మానసిక,సామాజిక , ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి మద్యపానం చేసేవారి జీవితం నరకప్రాయం అవుతుందని చెప్పడం జరిగింది. గంజాయి వంటి డ్రగ్స్ సంబంధిత నేరాలలో గరిష్టంగా 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అందువలన ప్రజలు ముఖ్యంగా యువత,విద్యార్థులు మద్యానికి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులు , టీచర్స్ చెప్పే మంచి విషయాలను పాటించాలని జీవితంలో మంచి లక్ష్యాలను ఏర్పరచుకునీ విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని విద్యార్థులకుసూచించడం జరిగింది. ఈ మద్యపానానికి డ్రగ్స్ కు దూరంగా ఉంటామని విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై నాగలక్ష్మి, సిబ్బంది కోటయ్య,హనుమ, ఆనంద్,శివ పాల్గొన్నారు.

## సృష్టిలో మాతృత్వానికి మించిన మాధుర్యం మరొకటి లేదు





**అమరావతి మేజర్ న్యూస్:** సృష్టిలో మాతృత్వానికి మించిన మాధుర్యం మరొకటి లేదని ఈసృష్టికి మూలమే మాతృత్వమని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరు గ్రామానికి చెందిన బెజ్జం నాగేశ్వరరావు సహకారముతో అమరావతిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వివిధ వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చినటువంటి గర్భిణీలకు శనివారం పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ చిన్నప్పుడు స్కూల్ కి వెళ్ళేటప్పుడు ఆటలు ఆడుకునేటప్పుడు ఎంత ఆనందంగా గడిపారో అలాగే బిడ్డ జన్మించేంతవరకు ఉండాలన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ స్త్రీ గర్భం దాల్చిన నాటి నుండి డెలివరీ అయ్యేవరకు వైద్యుల సూచనలను పాటించాలని పౌష్టికాహారం తీసుకుంటేనే బిడ్డ పుట్టిన ఎటువంటి అనారోగ్య సమస్యలురావన్నారు. జన చైతన్య సమితి ప్రతినిధులు ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు క్రమం తప్పకుండా బలమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్న నిర్వాహకులు అభినందనీయులని అన్నారు. ప్రతిరోజు పాలు, ఆకుకూరలు తప్పక తీసుకోవాలని పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు మాట్లాడుతూ సృష్టిలో మాతృత్వానికి మించిన మాధుర్యం మరొకటి లేదని ఈసృష్టికి మూలమే మాతృత్వం అని అలాంటి వారికి పౌష్టికాహారాన్ని అందించడం ఎంతో తృప్తిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం డైరెక్టర్ బొబ్బల సౌజన్య,జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,బెజ్జం నాగేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, డాక్టర్ ఎం మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు. గర్భిణీలకు పెరుగన్నం, కోడిగుడ్లు, డ్రై ఫ్రూట్స్ లడ్డులు, రాగి జావా, బెల్లం శనగ విత్తనాలతో తయారుచేసిన చెక్కలు, డ్రాగన్ ఫ్రూట్స్, బత్తాయి కాయలు పంపిణీ చేశారు.

## ప్రమాదాలకు కారణం మద్యం సేవించడమే




**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** కేర్ ప్రోగ్రామ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ మద్యం మత్తులో ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. యువత గంజాయి మద్యండ్రగ్స్‌కు అలవాటు పడి దుష్ప్రభావాలకు లోనై తమ జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. SI పీరు హుస్సేన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలి

### – సుప్రీం కోర్టు మాజీ సి.జె. ఎన్.వి.రమణ
### – ఘనంగా ఆర్.వి.ఆర్ గ్రాడ్యుయేషన్ డే




**గుంటూరు మేజర్ న్యూస్ :**
సాంకేతికతలో నిత్యం పెరుగుతున్న పురోగతిని దృష్టిలో ఉంచుకొని, ఇంజనీరింగ్ విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారిస్తూ, నూతన ఆవిష్కరణలు జరపాలని భారత సుప్రీం కోర్టు గౌరవ మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ పేర్కొన్నారు. శనివారం నాడు స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 37 వ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు, ముఖ్య అతిథిగా భారత సుప్రీం కోర్టు గౌరవ మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ మరియు గౌరవ అతిథిగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులను కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ మరియు కళాశాల సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. తొలుత ఈ కార్యక్రమంలో కళాశాల ఆవరణలోని రాయపాటి వెంకట రంగారావు, జాగర్లమూడి చంద్రమౌళి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాల యెన్.సి.సి.విభాగ విద్యార్థులు గౌరవ వందనం, కవాతుతో అథిధులు సభా స్థలికి చేరుకున్నారు.

అతిధులు, కళాశాల పాలకమండలి సభ్యులు జ్యోతీ ప్రజ్వలన చేసి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ సభాధ్యక్షత వహించి, కళాశాలలో బోధనా కోర్స్ లను, వార్షిక ఫలితాలను గూర్చి ఆయన వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భారత సుప్రీం కోర్టు గౌరవ మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకట రమణ మాట్లాడుతూ ..సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుతాలను సృష్టించడమే కాకుండా, సమస్యల పరిష్కారాలకు మార్గాలను సులభంగా శోధించవచ్చని, ఇటీవలి నివేదిక ప్రకారం, భారతదేశంలోని 15 లక్షల ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో కేవలం 10% మందికి మాత్రమే ఉద్యోగాలు లభించే అవకాశం వున్నదని . IIT లలో కూడా ప్లేస్‌మెంట్ రేట్లు తగ్గుతున్నాయి. 2024లో, IIT గ్రాడ్యుయేట్లలో కేవలం 60% మంది మాత్రమే ప్లేస్‌మెంట్‌లు పొందడం ఆందోళన కలిగించే విషయం అని, అమెరికా దేశంలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని ఆంక్షలు భారతీయులకు కొంత ఆందోళనను కలగజేస్తున్నాయని, ప్రపంచ దేశాల్లో ఎక్కడ ఏమి జరిగిన అది మనపై కొంత మేర ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. మాతృ భాష గొప్పదనాన్ని మరవకూడదని, ఉద్యోగ రీత్యా ఆంగ్ల భాషా ప్రావీణ్యం కూడా తప్పనిసరి అని, ప్రాచీన చరిత్రలోని అద్భుత కట్టడాలు మన భారతీయ ఇంజనీరింగ్ వారసత్వానికి నిదర్శనమని, ఇది మన భారతీయుల నైపుణ్యాలకు ప్రతిబింబమని, విద్యార్థులు చేపట్టే డిగ్రీ పట్టాలు కర్తవ్యాన్ని, తమ భాధ్యతల్ని గుర్తు చేస్తాయని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత గౌరవనీయమైన ఇంజనీరింగ్ సంస్థలలో ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలకు ఒక గొప్ప స్థానం ఉందని, విద్యార్థులకు మెరుగైన విద్యాబోధనతో పాటు యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమని, గ్రాడ్యుయేషన్ సందర్భంగా విద్యార్థుల వస్త్ర వేషధారణ భారతీయ సంస్కృతిని, గ్రామీణ ప్రాంత రైతు కట్టుబాట్లు పద్ధతులను తలపించేలా ఉందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి మాట్లాడుతూ విజన్ ఆంధ్ర – 2047 చేరువే తమ ముందున్న లక్ష్యమని, ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ముందున్న సమస్యలను అవకాశాలుగా మార్చుకొని వాటికి పరిష్కార మార్గాలను సాధించాలని, వ్యక్తిత్వనైపుణ్యాలను మెరుగు పరుచుకొని నూతన ఆవిష్కరణల వైపు ఆలోచనలను చేయాలని, సాంకేతిక రంగంలో భారత దేశం పురోగతి సాధించేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని, వచ్చిన ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొంటూ, నూతన ఉద్యోగాలు సృష్టించే స్థాయికి చేరాలని పేర్కొన్నారు.

2021 – 25 సంవత్సర 37 వ బ్యాచ్ విద్యార్థులలో సివిల్, కెమికల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ & బిజినెస్ సిస్టమ్, కంప్యూటర్ సైన్స్ (డేటా సైన్స్), కంప్యూటర్ సైన్స్(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్), కంప్యూటర్ సైన్స్ (ఇంటర్నెట్ అఫ్ థింకింగ్), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల్లో డిగ్రీ పూర్తి చేసుకున్న 1023 మంది విద్యార్థులకు ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలను, మరియు 153 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్లు పి.జి పట్టాలను మరియు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషనర్ ఆర్.శైలజ, కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల పాలక మండలి సభ్యులు శ్రీ పి. గోపి చంద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా: కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు ,కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధి మెడిసిన్స్ ధరలను తగ్గించిన కేంద్రం

- జాబితాలో 35 రకాల మందులు
- హృద్రోగులకు ఉపశమనం కలిగించిన కేంద్రం
- అధిక ధరకు విక్రయిస్తే అపరాధ రుసుము వడ్డింపు
- ధరల పట్టికలను షాపుల్లో ప్రదర్శించాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని ముఖ్యమైన మందుల రేట్లు తగ్గించింది. దీంతో ఈ మందుల వాడే రోగ పీడితులకు ఉపశమనం కలిగించింది. దీంతో కొన్ని రోగాలకు సంబంధించి మందులు తక్కువ ధరకు రోగులకు లభ్యం కానున్నాయి. ధరలు తగ్గిన ముందుగా జాబితాలో సుమారు 35 రకాలు ఉన్నాయి. నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయించే 35 ముఖ్యమైన ఔషధాల రిటైల్ ధరలను తగ్గించినట్లు ఇటీవల ప్రకటించారు. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు.. మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ఈ ఉత్తర్వును జారీ చేసింది. ఇటీవల దేశవ్యాప్తంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువగా ఉన్నాయి వ్యాధులతో ఇబ్బంది పడే వారికి ఉపయోగించే మందుల రేట్లు తగ్గించడం వారికి పెద్ద ఎత్తున ఉపశమనం కలిగినట్లేనని చెబుతున్నారు. మెడిసిన్స్ కోసం ఎక్కువ ఖర్చులు కావడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ధరలు తగ్గిన మెడిసిన్స్ జాబితాలో.. ఈ ఫార్ములేషన్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, కార్డియోవాస్కులర్, యాంటీబయాటిక్, యాంటీ-డయాబెటిక్ , సైకియాట్రిక్ ఔషధాలతో పాటు అసెక్లోఫెనాక్, పారాసెటమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్, అమోక్సిసిలిన్, పొటాషియం క్లావులనేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ వంటి కొత్త నోటి యాంటీ డయాబెటిక్ కూడా ఉన్నాయి. దీంతో ఈ వ్యాధులతో బాధపడే వారికి మందులు పెద్ద ఎత్తున ఉపశమనం కలిగిస్తాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అకుమ్స్ డ్రగ్స్ &



ఫార్మాస్యూటికల్స్ తయారు చేసి డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ మార్కెట్ చేస్తున్న అసెక్లోఫెనాక్ పారాసెటమాల్ ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ టాబ్లెట్ ధర ఇప్పుడు రూ.13, కాడిలా ఫార్మాస్యూటికల్స్ మార్కెట్ చేస్తున్న అదే ఫార్ములేషన్ ధర ఇప్పుడు రూ.15.01గా ఉంది. హృదయ సంబంధ వ్యాధులకు ఉపయోగించే అటోర్వాస్టాటిన్ 40 mg, క్లోపిడోగ్రెల్ 75 mg టాబ్లెట్ ధర రూ. 25.61. పిల్లల ఉపయోగం కోసం ఓరల్ సస్పెన్షన్లు – సెఫిక్సిమ్, పారాసెటమాల్, విటమిన్ డి సప్లిమెంటేషన్ కోసం కోలెకాల్సిఫెరోల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ వంటి ముఖ్యమైన మందులతో పాటు, దీని ధర మి.లీ.కు రూ. 31.77గా నిర్ణయించారు. రిటైలర్లు, డీలర్లు ఈ కొత్త ధరల జాబితాలను మెడికల్ షాపులలో తప్పకుండా ప్రదర్శించాలని. కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. .కొత్త ధరలను ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు విక్రయించాలని ఇందుకు భిన్నంగా అధిక రెట్లకు విక్రయిస్తే జరిమానా విధించడంతో పాటు, అధిక ఛార్జ్ చేసిన మొత్తాలను వడ్డీతో సహా రికవరీ చేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

# మహేష్ బాబు సేవా గుణం ప్రశంసనీయం

## గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సినీనటుడు, సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు గుంటూరు పట్టాభిపురంలో ఘనంగా జరిగాయి. మహేష్ బాబు అభిమాన సంఘ నాయకులు కొండబోయిన శ్రీను ఆధ్వర్యం లో జరిగిన ఈ వేడుకలకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి కేక్ కట్ చేసి, అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... మహేష్ బాబు కేవలం తెలుగు సినీ రంగానికే పరిమితం కాకుండా, సమాజ సేవలోనూ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఇప్పటివరకు 4500 మందికి పైగా చిన్నారులకు ఉచిత గుండె శస్త్రచికిత్సలు చేయించి వేలాది కుటుంబాలకు కొత్త జీవితం ఇచ్చారు. అలాంటి గొప్ప హృదయం ఉన్న మనిషి శతాయుష్మాన్ భవ అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి మురళి మోహన్ మరియు మహేష్ బాబు అభిమానులు పాల్గొన్నారు



# సిపిఐ పల్నాడు జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**వినుకొండ మేజర్ న్యూస్:** 2025 ఆగస్టు 7, 8 తేదీలలో వినుకొండలో జరిగిన సిపిఐ పల్నాడు జిల్లా రెండవ మహాసభల లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండవసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఎ. మారుతి వరప్రసాద్ ఎన్నిక కాగా ఆయనకు అభినందనలు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా రెండవ మహాసభలు 7,8 తేదీలలో నిర్వహించడం జరిగిందని 8వ తేదీ మహాసభలో చర్చల అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం నాడు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శిగా ఎ.మారుతీ వరప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శులుగా షేక్ హుస్సేన్, కాసా రాంబాబు లను 58 మంది కౌన్సిల్ సభ్యులుగాను 17 మంది కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవ ఎన్నిక జరిగిందన్నారు. ఈ మహాసభ సందర్భంగా జిల్లాలోని అనేక సమస్యల పై చర్చించి తీర్మానాలు చేయడం జరిగిందన్నారు.1. దశాబ్దాల కలగా మిగిలిపోయిన వరికపూడి శల ప్రాజెక్టును తక్షణమే నిర్మించి పల్నాడు ఎగువ ప్రాంతం వెల్దుర్తి, దిగు ప్రాంతాలైన దుర్గి,బొల్లాపల్లి, కారంపూడి, పుల్లలచెరువు తదితర మండలాల ప్రజలకు సాగు త్రాగునీరు అందించాలని, 2. పల్నాడు ప్రాంతంలో సరస్వతీ, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీల నిర్మాణం కొరకు రైతుల వద్ద తీసుకున్న వందలాది ఎకరాల భూములు ఆ ఫ్యాక్టరీలు కట్టకుండా పడావుగా పడి ఉన్నాయని ఫ్యాక్టరీలు నిర్మాణం చేపట్టి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆ ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు వెంటనే కల్పించాలని అలాకాని ఎడల ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించాలని మహాసభ తీర్మానించింది,3. నాగార్జునసాగర్ కెనాల్ ఎడ్లపాడు, పసుమర్రు మేజర్ కాలువలను పొడిగించాలని ఆ ప్రాంత కాలువ చివరి భూములకు నీరు అందించాలని, 4, కార్మిక చట్టాలను అమలు చేయాలని కనీస వేతనాలు 35 వేల రూపాయలు చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది, 5. సాగర్ డ్యాం అంతర్భాగం పూడికతో నిండి ఉన్నందున 300 టీఎంసీలు స్టోరేజీ ఉండవలసిన నీరు 250 టీఎంసీలు కూడా ఉండనటువంటి పరిస్థితిలో పూడిక తీసివేత వెంటనే చేపట్టి నీటి స్టోరేజీసామర్థ్యం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.6. హైదరాబాద్-గుంటూరు మధ్య తిరుగుతున్న పల్నాడు ఎక్స్ప్రెస్ ను పెదకూరపాడు లో స్టేజి (స్టాప్) ఏర్పాటు చేయాలని మహాసభలో తీర్మానించారు.7. వినుకొండ ఆజాద్ నగర్ కాలనీ నివసిస్తున్న నిరుపేదల ఇళ్లకు పట్టాలు వెంటనే ఇవ్వాలని మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, కరెంటు,మౌలిక వసతులు అన్ని ఏర్పాటు చేయాలని, వినుకొండ పట్టణంలోని వెన్నపూస కాలనీ బ్రాహ్మణపల్లి నాగిరెడ్డిపల్లి తదితర కాలనీలు అన్నింటికి వెంటనే పట్టాలు ఇచ్చి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని తీర్మానించడమయినది. 8. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని తీర్మానించారు. జిల్లాలోని అనేక ప్రాంతాలలో కరెంటు లో వోల్టేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని నూతన ట్రాన్స్ఫార్మర్లను బిగించడం త్రీఫేస్ వైర్ లైన్లను ఏర్పాటు చేయడం ద్వారా సమస్యలను పరిష్కరించాలని తీర్మానించారు. జిల్లాలోని రైతాంగ సమస్యలైన విత్తనాలు, బ్యాంకు రుణాలు, ఈక్రాఫ్ బుకింగ్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అన్నింటిని అమలు చేయాలని సమావేశం తీర్మానించింది. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, మహంకాళి సుబ్బారావు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, రంగయ్య పాల్గొన్నారు.

## దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ర్యాగింగ్ కలకలం

**పల్నాడు జిల్లా:** కాలేజీలో చదివే విద్యార్థినిని దారుణంగా కొడుతున్న తోటి విద్యార్థులు.. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై దాడిచేసిన రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు.. ఐదుగురు కలిసి ఒక విద్యార్థిని బీసీ హాస్టల్ కి తీసుకువెళ్లి కొట్టి, కరెంట్ షాక్ పెట్టి సెల్ ఫోన్ లో చిత్రీకరిస్తూ చంపుతామని బెదిరింపులు, బయట వ్యక్తి సహకారంతో దాడి, ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత విద్యార్థి తల్లిదండ్రులు.. విద్యార్థులందరూ మైనర్లు కావడం గమనార్హం.. ర్యాగింగ్ భూతం పై విద్యార్థి సంఘాల నిరసన

## పల్నాడులో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**మొదటిపేజి తరువాయి**

చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల అద్భుత ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా గిరిజన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు. సాంప్రదాయ నృత్యాలు, సంగీత ప్రదర్శనలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గిరిజన భవన్ నిర్మాణం, ఆధార్ కార్డులు, ఇండ్ల స్థలాల కోసం వినతి కార్యక్రమంలో మాట్లాడిన గిరిజన సంఘ నాయకులు జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణం, ఆధార్ కార్డులు లేని గిరిజనులకు ఆధార్ కార్డులు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కలెక్టర్ పి. అరుణ్ బాబును కోరారు. ఈ వినతులకు స్పందించిన కలెక్టర్ గిరిజన భవన్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఆధార్ కార్డులు, ఇండ్ల స్థలాలు లేని వారికి వాటిని మంజూరు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పి.ఎం జన్ మన్ పథకం కింద 9 ప్రభుత్వ శాఖల సహకారంతో 11 స్కీమ్‌ల ద్వారా గిరిజనుల (ముఖ్యంగా చెంచు సామాజిక వర్గం) అభివృద్ధికి చర్యలు చేపడుతోంది. ఈ పథకం ద్వారా చెంచు గూడెంలలో గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి.అదే విధంగా, డి.ఏ.జుగా పథకం కింద 17 ప్రభుత్వ శాఖల సహకారంతో 25 స్కీమ్‌లను అమలు చేస్తూ గిరిజన అభివృద్ధికి కృషి చేస్తోంది. ఈ పథకం కింద పల్నాడు జిల్లాలో 5 మండలాల్లోని 7 గ్రామాలలో 17 గిరిజన కాలనీలు/హాబిటేషన్‌లను ఎంపిక చేసి, గృహ నిర్మాణం, రోడ్లు, తాగునీటి సరఫరా, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు వంటి పనులు చేపడుతున్నారు.

**విద్యా ప్రతిభకు పురస్కారం..** 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 550కి పైగా మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులు బి. సాయి తేజ నాయక్, కె. సంపత్ నాయక్‌లకు కలెక్టర్ పి. అరుణ్ బాబు ఒక్కొక్కరికి రూ. 5,000 నగదు పురస్కారం అందజేయబడింది.

ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జోస్న, గిరిజన సంఘ నాయకులు కోటా నాయక్, పాండు నాయక్, విష్ణు నాయక్, మేడా పోతు రాజు, రావుల కొండలు, కె. దాసు తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమం గిరిజన సమాజం యొక్క సాంస్కృతిక వైవిధ్యాన్ని, వారి అవసరాలను, అభివృద్ధి కార్యక్రమాలను హైలైట్ చేసింది. గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, స్థానిక నాయకుల వినతులు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఈ వేడుకలను స్మరణీయం చేశాయి.

## భద్రతా నియమాలు పాటించండి: ఎస్సై నరహరి

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజవర్గం. ప్రత్తిపాడు మండలం వంగి పురం ఎస్సీ కాలనీలో యస్.ఐ నూతక్కి నరహరి యువత. విద్యార్థినీ విద్యార్థులు. గురించి తల్లిదండ్రులకు అవగాహన గురించి విలువైన ప్రాణాల్ని సంరక్షించుకోవాలని వివరించారు. సుఖమయమైన జీవితం అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోడ్లపై ఎడమవైపునే ప్రయాణం చేయాలని, అతివేగం అనర్థదాయకమని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని. హెల్మెట్ ధరించాలని ప్రయాణం చేస్తున్నప్పుడు సెల్ఫోన్ వాడకాన్ని నిషేదించాలని లైసెన్సు లేని ప్రయాణం క్షేమకరం కాదని18 సంవత్సరాలు నిండిన యువతకు మాత్రమే తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని అన్నారు. ప్రమాదం జరగడం కన్నా ముందు వాటిని ఎలా అరికట్టాలో క్షుణ్ణంగా తెలుసుకొని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. నియమాలు పాటించడం వల్ల ప్రమాదాన్ని నివారించవచ్చని అన్నారు. మద్యపానం సేవించి మత్తు పదార్థాలు సేవించడం క్షేమకరం కాదని తెలిపారు...

# తెనాలిలో కవి ఆలూరి విగ్రహ ఆవిష్కరణ



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రముఖ కవి, రచయిత ఆలూరి బైరాగి శత జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఐతనగర్ లింగారావు సెంటర్లో ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, రాజ్యసభ మాజీ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ లు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఐతానగర్లో ఒక సామాన్యమైన రైతు కుటుంబంలో పుట్టిన బైరాగి ఒక కవిగా ఉన్నత శిఖరాలు అధిరోహించారని కొనియాడారు. విగ్రహ దాత మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ బైరాగి విగ్రహం ఆయన జన్మస్థానమైన ఐతానగర్ లో ప్రతిష్ట తమ అదృష్టమని తెలిపారు. బైరాగి తెనాలి ప్రాంతవాసి కావడం ఈ ప్రాంతానికే గర్వకారణమన్నారు. బైరాగి రచనా శైలిని, ఆయన కవితలను కొనియాడారు. శతజయంతి ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఈదర వెంకట పూర్ణ చంద్, చెరుకుమిల్లి సింగారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నన్నపనేని రాజకుమారి, ప్రముఖ రచయిత ముత్తెవి రవీంద్రనాథ్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, బండ్ల మాధవరావు, కొత్తపల్లి రవి బాబు, వెన్న వల్లభ రావు, గోళ్ళ నారాయణ, రైతు నాయకులు ఈదర పూర్ణచంద్, రోటరీ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు, బెన హర్, డి . ఎల్ .కాంతారావు, ఈదర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో చైన్ స్నాచర్ల అరెస్ట్



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు శనివారం విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి నిందితుల్లో, ఇద్దరిని పట్టణ పోలీసులు అరెస్టు చేశారన్నారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. పార్కురోడ్ లో ఒంటరిగా ఉన్న ఓ వృద్ధ మహిళను కొట్టి గాయపరిచి ఆమె మెడలోని బంగారాన్ని 36.030 గ్రాము లు బరువు కలిగిన మొత్తం విలువ రూ. 3,42,000/-లు. ఖరీదు చేసే బంగారు గొలుసు అపహరించి రెండు వేరువేరు ప్రాంతాల్లో విక్రయించడం జరిగిం దని డిఎస్పి హనుమంతరావు తెలిపారు. పలు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దొంగలను పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుండి పూర్తి బంగారం రికవరీ చేశామని, రెండు మొబైల్ ఫోన్లు, హీరో ఫ్యాషన్ ప్లస్ బైక్ను స్వాధీన పరుచుకున్నామన్నారు. ఈ కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి త్వరితగతిని ఛేదించిన పట్టణ సీఐ ఎన్ నాగమల్లేశ్వరరావు ఎస్సై పవన్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బందిని అభినందించారు. దొంగలను పట్టుకున్నందుకు వారికి రేపు ఆగస్టు 15వ తారీఖున అవార్డులు ప్రకటించడం జరిగిందని డిఎస్పి తెలిపారు.

# విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకోవాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక నాజరుపేటలోని ప్రభుత్వ బాలురవసతి గృహములో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ వేముల ప్రియాంక విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనానికి ముందు, మలవిసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ దోమల వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, పైలేరియా, బోదకాలు, వంటి వ్యాధులు వస్తాయని అన్నారు. అందువల్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాకాలం దృష్ట్యా ఇంటి పరిసరాలలో వర్షపునీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారి జెట్టి మరియదాస్, ఏఎన్ఎం దాసి జయంతి, మలేరియహెల్త్ అసిస్టెంట్స్ దీపాల శ్రీనివాసరావు, ఆలా వేణుగోపాలరావు, ఆశ కార్యకర్త షేక్ సంధ్య, వసతిగృహ సిబ్బంది జి.పరంజ్యోతి, యు. ఝాన్సీరాణి, కె శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్ప సేవలు ఆదర్శనీయం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**

హ్యాండ్లూమ్ మరియు టెక్స్టైల్స్ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ అవ్వారి చిన్న అన్నప్ప సేవలు ప్రస్తుత సమాజానికి ఆదర్శనీయమని భావన ఋషి దేవాలయ కమిటీ అధ్యక్షులు అనుముల వెంకట్రావు అన్నారు. శనివారం అన్నప్ప మండలంలోని లగడపాడు గ్రామంలోని భద్రావతి సమేత భావన ఋషి దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నప్ప దంపతులకు ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో చాలామంది పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం సహాయం అందించిన వ్యక్తి చిన్న అన్నప్ప అన్నారు. దేవాలయాలకు కూడా పెద్ద ఎత్తున భూరి విరాళాలు అందించారన్నారు. అటువంటి వ్యక్తిని యువత ఎన్నారైలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అవ్వారి రవీంద్రనాథ్ ఠాగూర్, చిల్లాపల్లి సత్యం,నాగరాజు, పెద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికులకు ఆర్థికసాయం విడుదలపై మైనారిటీ నాయకుల హర్షం

## -సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలుతెలిపిన మైనార్టీ నాయకులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** హజ్ యాత్రికులకు ఆర్థికసాయం విడుదలపై మైనారిటీ నాయ కులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు, దుగ్గిరాల ఎంపీపీ షేజ్ జబీన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మరో ఎన్నికల హామీని నెరవేర్చిందని అన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి 2025-హజ్యాత్రకు వెళ్లి సఫలం చేసుకొని వచ్చిన 72 మంది యాత్రికుల వ్యక్తిగత ఖాతాల్లోకి ఈ నెల 06 తేదీన నేరుగా ఒకొక్కరికి రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 72 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. మంజూరు చేసిన 24 గంటల వ్యవధిలోనే నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి నగదును ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి వాజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 2026వ సంవత్సరంలో కూడా విజయవాడ ఎంబార్కేషన్ పాయింటు నుండి బయలుదేరు హజ్ యాత్రికులు ఒకొక్కరికి రూ. లక్ష చొప్పున కూటమి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అత్యధిక సంఖ్యలో విజయవాడ ఎంబార్కేషన్ పాయింటు నుండి హజ్ యాత్రకు బయలుదేరి రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ. లక్ష రూపాయల ఆర్థిక సహాయం లబ్ధి పొందాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ తరపున రూ. లక్ష జమ చేసిన సందర్భంగా యావత్తు ముస్లిం ప్రజానీకం తరుపున సీఎం చంద్రబాబు నాయుడుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్, ఎండీ నిజాముద్దీన్, అబ్దుల్ మజీద్, షేక్ హుస్సేన్, షేక్ నాగుల్ మీరా, షేక్ ఫిరోజ్, పఠాన్ జానీ ఖాన్, షేక్ సుభాని, మొహమ్మద్ జాలాలుద్దీన్, పఠాన్ అబ్దుల్లా ఖాన్, పఠాన్ జున్ను ఖాన్, షేక్ నజీర్, పఠాన్ ఫిరోజ్ ఖాన్, ఎండీ ఆరిఫ్, హుస్సేన్ బేగ్, షేక్ కరిముల్లా, సలావుద్దీన్, షేక్ ఆన్వర్, షేక్ షమీరా, షేక్ బుడే, హుస్సేన్, చిన నాగుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** శనివారం మధ్యాహ్నం స్థానిక నరసరావుపేట చిలకలూరిపేట రోడ్డులో గల అమ్మ - నాన్నల ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమంలోని ఆవరణ లో ది. టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో యూనివర్సల్ సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదినవేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు, పిల్లలకు పంచిపెట్టారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదానం బిర్యానీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా రాణించటమే కాక సుమారు నాలుగువేలకు పైగా గుండె ఆపరేషన్లుచేయించి ఆ పసి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, దేవుడు ఆయనకు ఆయురారోగ్యలతో పాటుగా చల్లగా చూడాలని కొరుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ బాబు కు 50వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అంతే కాక మునుముందు మరిన్ని సేవా కార్యక్రమాలు మా అభిమాన సంఘం ద్వారా చేయడమే గాక మా తోటి మిత్రుల సహకారంతో సంఘంలో మంచి గుర్తింపు పొందాలనుకుంటునట్లు తెలియజేశారు నిర్వహించిన కార్యక్రమంలో అభిమానులు పి.వెంకటరావు బి.కొండాలరావు లింగంగుంట్ల రాములు, కందుకూరి దిలీప్,ఫోటో గ్రాఫర్ చిన్నికృష్ణ, యన్.గోపి కృష్ణ, యన్.జయ కృష్ణ సి.ఆంజనేయులు, షేక్. సుభాని షేక్.మీరావలి,కుక్కలపాలు,సాగర్,షేక్.సలామ్,యస్.థామస్, మన్నేపల్లి.శ్రీను, షేక్.నాగుర్ వలి మరియు వృద్ధాశ్రమ నిర్వహకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జిల్లా గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందలి గుర్రం జాషువా సమావేశ మందిరములో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనముగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమము నందు వివిధ గిరిజన సంఘ నాయకులు మరియు జిల్లాలోని గిరిజనులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు పలు సాంస్కృతిక కార్యక్రమములతో విద్యార్థులు అలరించారు నాయకులు మాట్లాడుతూ గిరిజన భవన్ ను నిర్మించవలసినదిగా మరియు ఆధార్ కార్డు లేని గిరిజనులకు ఆదార్ కార్డు మరియు ఇండ్ల స్థలములు ఇప్పించ వలసినదిగా పల్నాడు కలెక్టర్ పి అరుణ్ బాబు ను కోరడమైనది పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు స్పందించి గిరిజన భవన నిర్మాణము నకు అవసరమైన ప్రతి పాదనలు పంప వలసినదిగా మరియు గిరిజనులకు ఆదార్ కార్డు లేని వారికి ఆదార్ కార్డు ఇండ్ల స్థలములు ఇండ్ల స్థలములు మంజూరు చేయుటకు చర్యలు తీసుకోన వలసినదిగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారిని ఆదేశించడమైనది భారత ప్రభుత్వం పి.ఎం జన్ మన్ పథకం నందు 9 ప్రభుత్వ శాఖల సహకారము తో 11 స్కీమ్ల ద్వారా గిరిజనుల చెంచులు అభివృధికి అనేక చర్యలు తీసుకొంటున్నది ఈ పథకము ద్వారా అన్ని చెంచు గూడెంల యందు అర్హులైన వారికి గృహములను కట్టించుట, రోడ్లను వేయించుట తాగునీటి సరఫరా చర్యలు తీసుకొనుట అంగన్ వాడి సెంటర్ లను ఏర్పాటు చేయడం భారత ప్రభుత్వం డి.ఏ.జుగా పథకం ద్వారా గిరిజనుల అభివృధికి 17 ప్రభుత్వ శాఖల సహకారముతో 25 స్కీంలు అమలు పరచడం జరుగుచున్నది ఈ కార్యక్రమము నకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని జోస్న,గిరిజన సంఘ నాయకులు కోటా నాయక్,పాండు నాయక్ విష్ణు నాయక్ మేడా పోతు రాజు రావుల కొండలు మరియు కె. దాసు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహము నందు రక్షక భటులతో రక్షాబంధన్ కార్యక్రమం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థుల క్రమశిక్షణతోనే తల్లిదండ్రుల చెమట చుక్కలకు విలువ వస్తుందని రక్షక భటులతో రక్షాబంధన్ కార్యక్రమంలో డిఎస్పీ హనుమంతరావు అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని నరసరావు పేట రోడ్డులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహమునందు శనివారం రక్షక భటులతో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్తెనపల్లి డి.ఎస్.పి మేదరమెట్ల హనుమంతరావు హాజరయ్యారు. ముందుగా వసతి గృహ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలను డిఎస్పి నాటారు. అనంతరం హాస్టల్ విద్యార్థినిలతో సమావేశమయ్యారు. వసతి గృహ సంక్షేమ అధికారిణి పాలెపోగు సుమణి, డిఎస్పి హనుమంతరావుకు రాఖీ కట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వసతి గృహ విద్యార్థులు హనుమంతురావుకు రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో శ్రమిస్తేనే విజయం సాధ్యమవుతుందని తద్వారా తల్లిదండ్రుల చెమట చుక్కలకు విలువ వస్తుందన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ తో ఎక్కువ సమయాన్ని వృధా చేస్తున్నారని తద్వారా జీవితం అంధకారం అవుతుందని, కొన్ని దురాలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల శ్రమను దృష్టిలో ఉంచుకొని తమ అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు చదువు మీదనే దృష్టి ఉంచాలని మీ రక్షణను పోలీసులు చూసుకుంటారని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సాంకేతిక రంగంలో వస్తున్న విపరీతమైన మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినిలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. రక్షాబంధన్ రోజున వసతి గృహాన్ని సందర్శించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వచ్చిన ఆరు నెలల్లోనే వసతి గృహంలో అద్భుతమైన మార్పులు తీసుకొచ్చినందుకు వార్డెన్ సుమణిని డీఎస్పీ అభినందించారు. అయితే మేదరమెట్ల హనుమంతరావు ఎక్కడ పనిచేసిన అక్కడ పేద విద్యార్థుల వసతి గృహాన్ని దత్తత తీసుకొని వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేస్తుంటారు. అనంతరం పట్టణ సిఐ నాగమల్లేశ్వరరావు, మహిళా ఎస్సై యాసిన్ లు మాట్లాడుతూ... ఏ ఆపద వచ్చినా పోలీసులు ఉన్నారని సంగతి గుర్తుంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మదర్ థెరీసా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చిలకా జాన్సన్ మాట్లాడుతూ... వసతి గృహ సుందరీకరణకు తమ సంస్థ ద్వారా మొక్కలను ఉచితంగా అందిస్తామన్నారు. అలాగే హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ... పేద విద్యార్థుల చదువుకు తమ సంస్థ ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వినుకొండ ప్రొహిబిషన్ మరియు
# ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు



**మేజర్ న్యూస్ వినుకొండ :** వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు సబ్ ఇన్స్పెక్టర్ గారు మరియు సిబ్బంది వినుకొండ టౌన్ లోని మసీద్ మాన్యం లోని ప్రజలకు నాటు సారాయి గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలి, డ్రగ్స్ నిర్మూలనలో విభిన్న పాత్రలు తదితర అంశాల పట్ల అవగాహన సదస్సు (సమావేశం) ఈ సందర్భంగా వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారులు ప్రజలను ఉద్దేశించి కొందరు వినోద కోసం నాటు సారాయి, గంజాయి మరియు డ్రగ్స్ అలవాటు పడతారని మరికొందరు మానసిక ఒత్తిడి, సమస్యలు వలన, ప్రజలు, యువత కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాల కు బానిసై బానిసలై నాటు సారాయి గంజాయి మరియు డ్రగ్స్ సేవించడం మొదలు పెడతారని, తుదకు వాటికి బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ వాడకం వలన ఆరోగ్యపరంగా, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలియజేశారు. డ్రగ్స్ వాడకం వలన శరీరంలో నేరుగా మెదడు, కేంద్ర నాడీ వ్యవస్థపై ఎక్కువ ప్రభావం ఉంటుందని, క్రమేపి ఇతర వ్యవస్థలపైనా దారుణమైన దుష్ప్రభావాలు ఏర్పడి రోగనిరోధక వ్యవస్థ, జీర్ణవ్యవస్థ పనితీరు దెబ్బతిని, శరీరం శుష్కించిపోతుందని, లివర్, ఊపిరితిత్తుల పనితీరు మందగించి, రక్తనాళాలు కుంచించుకుని గుండె అకస్మాత్తుగా ఆగిపోయే పరిస్థితి తలెత్తుతుందని, మెదడు, నరాలు దెబ్బతిని పక్షవాతం వస్తుందని, చివరకు బ్రతికున్న జీవచ్ఛవంలా మారిపోతారని తెలిపారు. గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్ రవాణా చేసినా, అమ్మినా, సేవించినా, వాటిని కలిగి ఉన్నా NDPS చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి ఎక్సైజ్ పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యి భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, పాస్ పోర్ట్, వీసాల వంటివి రావని, సమాజంలో గౌరవం కోల్పోతారని అన్నారు. డ్రగ్స్ వలన వాటిని అమ్మిన వ్యాపారులకు మాత్రమే లాభమని, సేవించిన వారికి తీవ్ర నష్టమని, కావున యువత మాదకద్రవ్యాలు మీ దరి చేరకుండా స్మార్ట్ గా వ్యవరించాలని, ఎట్టిపరిస్థితుల్లో డ్రగ్స్ వాడటం అలవాటు చేసుకోరాదని సూచించారు. యువత ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు రవాణా చేసిన, విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని వినుకొండ ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఎవరైనా గంజాయి మరియు మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం ఎక్సైజ్ పోలీసులకు అందిస్తే వారికి తగిన నగదు బహుమతి ఇవ్వబడుతుందని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర , మరియు స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా కోటప్పకొండలో ఘనంగా గిరి ప్రదక్షిణ



**నరసరావు పేట రూరల్ మేజర్ న్యూస్ :**

రాఖీ పౌర్ణమి సందర్భంగా పల్నాడు జిల్లా నరసరావు పేట మండలంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన కోటప్పకొండలో శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయం వద్ద గిరి ప్రదక్షిణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని కొండ చుట్టూ ఉన్న గిరి ప్రదక్షిణ రోడ్డుపై భక్తిశ్రద్ధలతో నడిచారు. ఆయనతో పాటు వందల సంఖ్యలో భక్తులు కూటమి నాయకులు స్థానిక ప్రజలు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి హిందూ సంప్రదాయంలో సోదర సోదరీమణుల మధ్య ప్రేమ మరియు రక్షణ బంధాన్ని జరుపుకునే పవిత్ర పండుగ. ఈ రోజున సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ కట్టి వారి ఆయురారోగ్యాలు సంతోషం కోరుకుంటారు. దీనికి ప్రతిగా సోదరులు తమ సోదరీమణులను ఎల్లవేళలా రక్షించేందుకు హామీ ఇస్తారు. ఈ సంప్రదాయం కుటుంబ బంధాలను బలోపేతం చేయడంతో పాటు, సామాజిక సామరస్యాన్ని పెంపొందిస్తుంది. కోటప్పకొండలో నిర్వహించిన గిరి ప్రదక్షిణ ఈ పండుగ యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత ఉద్ధృతం చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి వేడుకను కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామి సన్నిధిలో ఇంతటి వైభవంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ గిరి ప్రదక్షిణ ద్వారా భక్తులందరూ ఆధ్యాత్మిక శాంతిని, శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆశీస్సులను పొందారని నమ్ముతున్నాను. ఈ పవిత్ర క్షేత్రంలో సోదర బంధం యొక్క పవిత్రతను జరుపుకోవడం మన సంస్కృతి సంప్రదాయాలకు గొప్ప నిదర్శనం అని అన్నారు. గిరి ప్రదక్షిణ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు శ్రీ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకుని, తమ కుటుంబ సభ్యుల శ్రేయస్సు, ఆరోగ్యం, సంతోషం కోసం ప్రార్థనలు చేశారు. కోటప్పకొండ ఆలయం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ శైవ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందినది, మరియు ఈ రోజున నిర్వహించిన గిరి ప్రదక్షిణ ఈ క్షేత్రం యొక్క ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పవిత్రం చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు ఈ సందర్భాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, భక్తులతో కలిసి గిరి ప్రదక్షిణలో పాల్గొనడం ద్వారా స్థానిక ప్రజలతో తన ఆధ్యాత్మిక మరియు సామాజిక బాంధవ్యాన్ని మరింత బలోపేతం చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా నరసరావు పేట నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా సోదరీసోదరులు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. శనివారం ఉదయం 9:00 నుండి 10:30 గంటల మధ్య రాఖీ కట్టడానికి సుముహూర్తం ఉన్నట్లు జ్యోతిష్య శాస్త్రవేత్తలు సూచించారు, మరియు ఈ సమయంలో అనేక కుటుంబాలు ఈ సంప్రదాయాన్ని ఆచరించాయి కోటప్పకొండలో జరిగిన ఈ గిరి ప్రదక్షిణ కార్యక్రమం రాఖీ పౌర్ణమి యొక్క సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను మరింత ఉద్ఘాటించింది. ఈ కార్యక్రమం స్థానిక ప్రజలలో ఐక్యత, భక్తి, మరియు సోదర బంధం యొక్క విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది.

# వినుకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో ముద్దాయిలను పట్టుకున్నారు





**మేజర్ న్యూస్ వినుకొండ :**

వినుకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల అందుగుల కొత్తపాలెం గ్రామంలో రాత్రి సమయాలలో తాళం వేసి ఉన్న ఒక ఇంటి తాళాలను బీరువాలను పగలగొట్టి చోరీ చేసిన దొంగతనం కేసులో ముద్దాయిల గురించి వినుకొండ పట్టణ ఇన్స్పెక్టర్ యు శోభన్ బాబు. వివరాల ప్రకారము రాబడిన సమాచారం మేరకు వినుకొండ పట్టణంలో ఏనుగుపాలెం రోడ్డు నందు గల వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ముగ్గురు ముద్దాయిలను వినుకొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు శోభనబాబు వారి సిబ్బందితో కలిసి అరెస్టు చేసి వారి వద్ద నుండి చోరీ బంగారము 139 గ్రాముల సుమారు 17.5 సెవెర్లు రికవరీ చేయడం జరిగినది ఎస్ పీ కే శ్రీనివాసరావు ఎస్ పి ఆదేశాల మేరకు ఎస్. ఐ కే స్వర్ణలత, నరసరావు పేట ఇన్చార్జి డిఎస్పి వారి పర్యవేక్షణలో టెక్నికల్ మరియు వినుకొండ పోలీస్ సిబ్బంది ఎస్సై ఎస్డి శామినా భాష కే స్వర్ణలత మరియు సిబ్బంది అయినా బి తిరుమలరావు కె బాల వెంకటేశ్వర్లు డి తిరుమల నాయక్ ఎం ఔర్ కే శ్రీనివాసరావు వినుకొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల సిబ్బంది ముద్దాయిలను పట్టుకున్నారు

# రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జూలకంటి



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**

రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఓ ప్రకటనలో రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నా చెల్లెలు, అక్క తమ్ముడుల బంధం గొప్పదని ఆయన కొనియాడారు. అదేవిధంగా ఆ భగవంతుని ఆశీస్సులు సోదరీ సోదరీమణులపై ఉండాలని ప్రార్థించారు.

# ముటుకూరులో సూపర్ స్టార్ మహేష్ జన్మదిన వేడుకలు

**దుర్గి, మేజర్ న్యూస్ :**

దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నందు శనివారం సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు బాణా సంచాలు పేల్చి, అనంతరం కేకును కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమాని ఉప్పుతోళ్ళ ఏడుకొండలు మాట్లాడుతూ.. సూపర్ స్టార్ మహేష్ బాబు సినీ రంగంలో ఉన్నత స్థానానికి చేరుకోవడమే కాక, ప్రజలకు సేవ చేయడంలో కూడా ముందున్నారని, ఈ నేపథ్యంలో వందల మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు ఉచితంగా చేయించడం ద్వారా ప్రజలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు, మెగా ఫ్యామిలీ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## తోబుట్టువుల ప్రేమానురాగాల ప్రతీక రక్షక బంధన్

- మానసిక వికలాంగులతో రాఖీ వేడుకలు
- పాల్గొన్న లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** తోబుట్టువుల ప్రేమానురాగాలకు ప్రతీక రక్షక బంధన్ (రాఖీ) పండుగని భారతదేశసంస్కృతి సంప్రదాయాల్లో సోదర, సోదరీమణుల మధ్య వెలకట్టలేని బంధాలు, అనుబంధాలను గుర్తుచేసే మధుర బంధమే రాఖీ పండుగని విజయ్ కుమార్ అన్నారు. సత్తెనపల్లి పరివర్తన మానసిక వికలాంగుల పాఠశాల్లో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రక్తం పంచుకొని పుట్టిన అన్నా చెల్లెళ్లే కాకుండా ఏ బంధ లేకున్నా కుల, మతాలలకు అతీతంగా ఐక్యతను చాటేందుకు ఈ పండుగ హితోదికం గాతొడ్పడుతుందన్నారు. తల్లిదండ్రులు అన్న, తమ్ముళ్లు వదిలి ఇక్కడ ఉంటున్నా చెవిటి, మూగ మానసిక వికలాంగుల చిన్నారులు కూడా రాఖీ పండుగా జరుపుకోవాలని వారి సమక్షంలో వేడుకలు జరుపుకోవటం ఆనందంగా ఉందని చెప్పారు. తొలుత చిన్నారుల చేత జొన్నలగడ్డ విజయ్ కుమార్ రాఖీ పట్టించుకొని వారికి శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు ఆయన వెంటా మహంకాళి వెంకట్రావ్, కారుమంచి గంగరాజు, దుగ్గి విజయ్ కుమార్, ఇమామ్ వలి, కొరబండి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## హలో మాల ఛలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ

**గుంటూరు మేజర్ న్యూస్ :** పట్టణంలోని జయ ఫ్యార్టీన్యు హోటల్ లోని మీడియా సమావేశం వేదికగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా గోదా జాన్ పాల్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ చేతుల మీదుగా ఈనెల 19 తేదీన ఢిల్లీలో జరిగే హలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది, అనంతరం జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఈ నెల19వ తారీఖున ఢిల్లీలో జరగబోయే కార్యక్రమం కు రెండు తెలుగు రాష్ట్రాల నుండి మాలలంతా ఒక తాటిపైకి రావాలని,ఎస్సీ వర్గీకరణ వలన మాల మాదిగలను విడదీసే కుట్ర నేడు కూటమి ప్రభుత్వం తీసుకుంది కాబట్టి దానిని వ్యతిరేకిస్తూ, మాదిగలకే ప్రాధాన్యత ఇస్తూ మాలలను అణచివేసే ధోరణి ప్రభుత్వాలు మానుకోవాలని మాలలంతాలిఏకతాటి పైకి రావాలనీ, నేడు కూటమి ప్రభుత్వానికి ఈ రాష్ట్రంలో మాలలు కనబడటం లేదానీ హెచ్చరిస్తూ, ఢిల్లీ కార్యక్రమం అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మాల సంఘాలను కలుపుకుంటూ మహాధర్నాకి పిలుపునిస్తమని మాట్లాడారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా జాన్ పాల్ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ఎస్సీ వర్గీకరణ పేరిట ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ మాదిగలకు పెద్దపీట వేసే దిశగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఆర్డినెన్స్ ద్వారా తెచ్చిన వర్గీకరణ ను ఎత్తివేయాలని అలాగే ఉన్న 15% రిజర్వేషన్ 20% కు పెంచాలని ఎస్సీ ఎస్టీ కేసులో 41 నోటీసులు ఇవ్వకుండా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని దళిత క్రైస్తవులను ఎస్సీ హోదా కల్పించే దిశగా పలు అంశాలపై హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్రంలో ఉన్న అన్ని మాల సంఘాలు కలిసి కట్టుగా ఢిల్లీలో జరుగు జంతర్ మంత్రులు ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు . సమావేశంలో జై భీమ్ మాల ఎంప్లాయిస్ నాయకులు విప్పర్ల విజేందర్ రావు, మాల ఐక్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు బండ్లమూడి స్టాలిన్, కనపర్తి లలిత బాబు, కీర్తి పాటి వెంకటేశ్వర్లు వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు, వనపర్తి ఏసుబాబు గురజాల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి, గోదా నీలాంబరం, ఇస్తల కృపానందం, శ్యామ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మలాదేవి నగర మహిళా అధ్యక్షురాలు బత్తిన రేఖ పాల్గొన్నారు .



# వ్యవసాయం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చు

**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** రైతులు సుస్థిర వ్యవసాయం ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని రిటైర్డ్ ఏడిఏ బి.శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు. 75త్యాళ్ళూరులో శనివారం నీలగిరి ఫౌండేషన్ వారు మిర్చిపంట సుస్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులనుద్దేశించి వారు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు ఉన్నపుడు సూక్ష్మపోషకాలు పనిచేయవని, ప్రతి ఏడాది ఒకే ప్రదేశంలో మిర్చినారుమళ్ళు నాటరాదని, ఎత్తు నారుమళ్లు మంచిదని,నర్సరీ పద్ధతిలో మిర్చినారు పెంపకం గురించి వివరించారు. నీలగిరి ఫౌండేషన్ కోఆర్డినేటర్ రత్తయ్య మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించడం గురించి వివరించారు. వ్యవసాయంలో విత్తనం నాటెదగ్గం నుండి మొక్కనాటడం, కలుపుతీయడం,కాయకోయడం,తాలు ఏరటం వరకు మహిళల పాత్ర ఎక్కువని,వ్యవసాయ శిక్షణ కార్యక్రమాల్లో కూడా వారుపాల్గొనాలని తెలిపారు. నవరత్న పచ్చిరొట్ట సాగు ఉపయోగాల గురించి వివరించారు. మోంట్ర ఎలెక్ట్రిక్ ట్రాక్టర్ గురించి డి యం మారుతి వివరించారు. మనగ్రోమోర్ ద్వారా రైతులకు అందించే ఉత్పత్తుల గురించి మేనేజర్ బాజీ,ఇంచార్జ్ శ్రీనివాస్ వివరించారు. ప్రకృతి వ్యవసాయ రైతు




గుత్తికొండ కోటిరెడ్డి జీవామృతం,పశువుల ఎరువులు, డ్రిప్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ పల్నాడు జిల్లా సమితిలో... సత్తెనపల్లికి ప్రాధాన్యత

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పల్నాడు జిల్లా, వినుకొండలో జరిగిన రెండవ మహాసభలో పట్టణానికి చెందిన ముసునూరి రమేష్ కార్యవర్గ సభ్యుడిగాను, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కంబాల శ్రీనివాస్, వల్లెం లక్ష్మీ చెన్నకేశవరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రకటించారు. వీరి ఎన్నిక పట్ల సిపిఐ సీనియర్ నాయకులు మన్నెం నరసింహారావు, తోట రామ తిరుపతిరావు, పొన్నూరి రోశయ్య, ఏఐటీయూసీ సత్తెనపల్లి ఏరియా అధ్యక్షులు నరిశేటి వేణుగోపాల్, ఏపీ ఆటో వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి అధ్యక్షులు డియర్ మస్తాన్, ఏపీఎస్ఆర్టీసీ హయ్యర్ బస్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఈసిరెడ్డి అంజిరెడ్డి, మహిళా సంఘ నాయకురాలు వెంకటలక్ష్మి, కే నాగేంద్రం, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మస్తాన్ వలి, భాస్కర్, యలమంద, ఎస్ టి యు రాష్ట్ర సహాయ అధ్యక్షులు ఎస్ఎం సుభాని, సత్తెనపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు టి రాజు, ఎం అ–







ప్పారావు, కే సురేష్, ఎస్ ఎం రహిమాన్ అభినందనలు తెలియజేశారు.

## మంగళగిరి ఆడపడుచులు నా అక్కాచెల్లెళ్లు

- మీ ఆశీస్సులతో మంగళగిరిని నెంబర్ ఒన్ గా తీర్చిదిద్దుతా
- రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నాకు సొంతంగా అక్కలు, చెల్లెళ్లు లేరు, మంగళగిరి మహిళలు నా అక్కాచెల్లెళ్లు, ఈరోజు మీరంతా రాఖీకట్టి నాకు అందించిన ఆశీస్సులు కొండంత బలాన్నిచ్చాయి, మీ ఆశీస్సులతో మంగళగిరి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెం. 1గా తీర్చి దిద్దేందుకు కృషిచేస్తానని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాఖీపౌర్ణమిని పురస్కరించుకొని మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మహిళలు ఉండవల్లి నివాసానికి వచ్చి మంత్రి లోకేష్ కు రాఖీలు కట్టి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... మంగళగిరి ఆడబిడ్డలందరికీ నేను ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను. 2019 ఎన్నికల్లో నేను తొలిసారిగా పోటీచేసినపుడు 5,300 ఓట్లతో ఓటమిచెందాను. అప్పుడు నా రాజకీయ ప్రత్యర్థులు నన్ను విమర్శించడమేగాక కొడుకును గెలిపించుకోలేక పోయావంటూ చంద్రబాబు గారిని కూడా అవమానించారు. అయితే ఓడిన చోటే గెలవాలన్న పట్టుదలతో పనిచేశాను. సొంత నిధులతో 26 అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేసి మీ అందరి అభిమానాన్ని చూరగొన్నాను. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో మంగళగిరిలో నన్ను రాష్ట్రంలోనే 3వ అతిపెద్ద మెజారిటీతో గెలిపించి విమర్శించిన వారి నోళ్లు మూయించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నాను. ఆనాడు ఇచ్చిన హామీల్లో ప్రధానమైనది ప్రభుత్వభూముల్లో నివసించే వారికి శాశ్వత ఇళ్లపట్టాలు. తొలి ఏడాదిలోనే దాదాపు




3వేలమందికి పైగా వెయ్యికోట్ల విలువైన ఆస్తిని పంపిణీచేసి మాట నిలబెట్టుకున్నా. త్వరలోనే మరోవిడత ఇళ్లపట్టాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాను. ఇందులో ప్రధానమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజి, విద్యుత్, గ్యాస్ పైప్ లైన్ల ఏర్పాటు, 100 పడకల ఆసుపత్రి, స్వర్ణకారుల కోసం జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు వంటివి పురోగతిలో ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లన్నీ అభివృద్ధి చేస్తున్నాం. మహా ప్రస్థానం పేరుతో శ్మశాన వాటికల నిర్మాణం, పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టాం. ఇలా ఇచ్చిన ప్రతిహామీని నిలబెట్టుకోవడానికి నిరంతరం కృషిచేస్తున్నాను. మీరు ఇచ్చిన భారీ మెజారిటీ నాలో మరింత బాధ్యతను పెంచాయి. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు రెట్టింపు కష్టపడుతున్నా. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా మంగళగిరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా. మీ అందరి సహకారంతో మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# పిఠాపురం ఆడపడుచులకు రాఖీ కానుక పంపిన డిప్యూటీ సీఎం పవన్

- పిఠాపురానికి చెందిన 1,500 మంది వితంతు మహిళలకు చీరలు పంపిణీ
- ఊహించని రక్షాబంధన్ కానుక
- ధన్యవాదాలు తెలిపిన ఆడపడుచులు
- రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో రక్షాబంధన్ కానుకల పంపిణీ



**గుంటూరు, మేజర్ న్యూస్ :** అన్నా చెల్లెళ్ల పండుగ రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గానికి చెందిన సుమారు 1,500 మంది వింతతు మహిళలకు స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం రాఖీ కానుక పంపారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన జనసైనికుల ద్వారా ఈ కానుకలు పంపారు. వివిధ కారణాలతో భర్తను కోల్పోయిన వితంతువులకు సోదరుడిగా నేను ఉన్నాను అనే భరోసా కల్పించడంతో పాటు వారిలో ఆత్మస్థైర్యం నింపేలా, ప్రతి ఆడపడుచునూ గౌరవిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆయన స్థానిక నాయకులకు ఆదేశించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రక్షా బంధన్ కానుకగా పంపిన చీరలను పార్టీ నాయకులు, క్రియాశీలక సభ్యులు ఇంటింటికి వెళ్లి పవన్ కళ్యాణ్ తరపున రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి అందజేశారు. పిఠాపురం శాసన



సభ్యుడిగా మాత్రమే కాకుండా, ఒక సోదరుడిగా, కుటుంబ సభ్యుడిగా ఈ కానుకలు పంపినట్టు తెలిపారు. ఊహించని రక్షా బంధన్ కానుకతో మహిళలు ఉద్వేగానికి గురయ్యారు. భర్తలను కోల్పోయిన తరువాత బంధువులు కూడా చిన్నచూపు చూస్తున్న తమను గౌరవిస్తూ.. అక్కచెల్లెళ్లుగా స్వీకరించి చీరలు పంపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి గొప్ప వ్యక్తి తమ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఉండటం గర్వంగా ఉందన్నారు.

**అధినేత బాటలో పార్టీ నాయకులు :**

సమాజానికి మంచి చేసే విషయంలో ఎల్లప్పుడూ జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాటలో నడిచే జనసేన పార్టీ నాయకులు, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రక్షాబంధన్ కానుకల వివరాలు తెలుసుకుని, అధినేత స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో వితంతు మహిళలకు రక్షా బంధన్ కానుకలు పంపిణీ చేశారు. భర్తలను కోల్పోయిన మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయండి : ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి



**మాచర్ల మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకాన్ని సమగ్రంగా అమలుపర్చి నిధులు కేటాయించిన సందర్భంగా కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలుపుతూ మాచర్ల నియోజకవర్గ రైతులతో భారీ టాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 14న ఉదయం 10 గంటలకు రాయవరం జంక్షన్ నుంచి మాచర్ల వ్యవసాయ మార్కెట్ వరకు ఈ ట్రాక్టర్ ర్యాలీ జరుగుతోందని,ఆయన అన్నారు. కావున నియోజకవర్గంలోని రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీకి ట్రాక్టర్లతో తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

# వైసీపీ దళిత వ్యతిరేక ధోరణి మరోసారి బయటపడింది



**దుర్గి మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా దుర్గి మండల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల దాసు తిరుపతిలో జరిగిన దళిత యువకుడు పవన్‌పై వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దినేష్ రెడ్డి, అనిల్ రెడ్డి దాడి చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అయిన శనివారం దుర్గి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ , జగన్ మోహన్ రెడ్డి దళితులపై దాడి చేసిన వారిని పార్టీ నుంచి బహిష్కరించలేకపోతే వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ దళిత వ్యతిరేక ధోరణి మరోసారి బయటపడిందని, దళిత హక్కులు, గౌరవం పట్ల ఆ పార్టీకి గౌంవం లేదని ఆరోపించారు. శాంతి భద్రతల పరిరక్షణలో కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ఒక వ్యక్తి మరణించిన తర్వాత, ఆయన ఆస్తులు ఎలా పంచబడతాయి

ఆస్తి పంపిణీ వారసుల మధ్య ఆస్తులు ఎలా పంచబడతాయి. పరిచయంచేస్తూ ఒక వ్యక్తి మరణించిన తర్వాత, ఆయన ఆస్తులు ఎలా పంచబడతాయి అనేది చాలా ముఖ్యమైన విషయం. ముఖ్యంగా, వారసులు మధ్య వివాదాలు తప్పించుకోవడానికి మరియు న్యాయబద్ధమైన పంపిణీ కోసం హిందూ సక్సెషన్ యాక్ట్, 1956 ప్రకారం ఆస్తులు పంచబడతాయి. ఈ ఆర్టికల్ ద్వారా, ఒక వ్యక్తి వసీయత్/వీలునామా (W I) లేకుండా మరణించిన సందర్భంలో ఆస్తులు ఎలా పంచబడతాయి అనే దాని గురించి వివరంగా తెలుసుకుందాం.

**హిందూ సక్సెషన్ యాక్ట్, 1956 ప్రకారం ఆస్తి పంపిణీ :**

హిందూ సక్సెషన్ యాక్ట్, 1956 భారతదేశంలో హిందువులు, బౌద్ధులు, జైనులు మరియు సిక్కుల ఆస్తి వారసత్వాన్ని నియంత్రిస్తుంది. ఈ యాక్ట్ ప్రకారం, ఒక వ్యక్తి వసీయత్ లేకుండా మరణించిన సందర్భంలో (ఇంటర్ స్టేట్స్ సెక్షన్), ఆయన ఆస్తులు ఎలా పంచబడతాయి అనేది స్పష్టంగా నిర్వచించబడింది.

హిందూ సక్సెషన్ యాక్ట్ ప్రకారం, వారసులను మూడు కేటగిరీలుగా విభజించారు :

1. క్లాస్ Iవారసులు:

– ఇందులో మరణించిన వ్యక్తి యొక్కస్పౌస్ (భార్య/భర్త), పిల్లలు (కుమారుడు/కుమార్తె), మరియు తల్లి ఉన్నారు.

– ఈ వారసులు మొదటి ప్రాధాన్యత కలిగి ఉంటారు మరియు ఆస్తిని సమానంగా పంచుకుంటారు.

2. క్లాస్ I వారసులు:

– క్లాస్ Iవారసులు లేనప్పుడు, క్లాస్ I వారసులు ఆస్తిని పొందుతారు.

– ఇందులో తండ్రి, సహోదరులు, సోదరీమణులు, మరియు ఇతర విస్తృత కుటుంబ సభ్యులు ఉంటారు.

3. అగ్నేట్స్ మరియు కాగ్నేట్స్:

– క్లాస్ Iమరియు క్లాస్ IIవారసులు లేనప్పుడు, ఆస్తి అగ్నేట్స్ (పురుష వంశం ద్వారా సంబంధం ఉన్నవారు) లేదా కాగ్నేట్స్ (స్త్రీ వంశం ద్వారా సంబంధం ఉన్నవారు) మధ్య పంచబడుతుంది.

**కుమార్తె యొక్కహక్కులు :** 2005లో హిందూ సక్సెషన్ యాక్ట్ లో సవరణ చేయబడింది. ఈ సవరణ ప్రకారం, కుమార్తెకు కూడా కుమారుడితో సమానమైన హక్కులు ఇవ్వబడ్డాయి. అంటే, కుమార్తె కూడా పిత్రార్జిత ఆస్తిలో సమాన భాగాన్ని పొందుతుంది. ఇది లింగ సమానత్వాన్ని ప్రోత్సహించే ఒక ముఖ్యమైన మార్పు.

**సక్సెషన్ సర్టిఫికేట్ యొక్కఅవసరం :** వసీయత్ లేని సందర్భంలో, వారసులు సివిల్ కోర్టు నుండి సక్సెషన్ సర్టిఫికేట్ పొందాలి. ఈ సర్టిఫికేట్ ద్వారా, వారసులు మరణించిన వ్యక్తి యొక్క ఆస్తులు (బ్యాంక్ ఖాతాలు, పెట్టుబడులు మొదలైనవి) క్లెయిమ్ చేయవచ్చు. ఈ ప్రక్రియ సమయం తీసుకుంటుంది మరియు కుటుంబ వివాదాలు ఉన్నసందర్భాల్లో కోర్టు కేసులు కూడా రావచ్చు.

**వసీయత్/వీలునామా యొక్కప్రాముఖ్యత:**

వసీయత్ (I) ఒక ముఖ్యమైన లీగల్ డాక్యుమెంట్. ఇది వ్యక్తి యొక్క ఆస్తులు మరియు వ్యవహారాలను ఎలా నిర్వహించాలి అనే దానిని స్పష్టంగా తెలియజేస్తుంది. వసీయత్ ద్వారా, వ్యక్తి తన ఆస్తులను ఎవరికి ఎలా పంచాలి అనే దానిని నిర్ణయించవచ్చు. ఇది కుటుంబ వివాదాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ ఎరైవల్ బ్లాక్ కంట్రోల్ పాయింట్ సమీపంలో ని పిట్టగోడ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు సుమారు సుమారు 12 అడుగుల ఎత్తు కలిగి 35 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుంది. 09. 08.2025 వ తేదీన 11.00 గంటలకి ముందు సమయంలో గుంటూరు బస్టాండ్ Arrival బ్లాక్ నందు రెండు కంట్రోల్ పాయింట్ ల మధ్య సందులో సుమారు 12 అడుగుల ఎత్తు ఉన్న పిట్ట గోడ ప్రక్కన ఒక ఒక గుర్తుతెలియని సుమారు 35–40 సంవత్సరాలు వయస్సు కలిగిన మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. మృతికి గల కారణాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న పాత గుంటూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని ఆచూకి తెలిసిన వారు తెలియరాలేదు. సదరు మృతుని మృతికి గల మరణ కారణం తెలియరాలేదు. ఆచూకి తెలిసిన వారు పాతగుంటూరు పోలీసులను సంప్రదించాలని పాత గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ పేర్కొన్నారు.

# భద్రతా నియమాలు పాటించండి

**– ఎస్సై నరహరి**

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజవర్గం. ప్రత్తిపాడు మండలం వంగి పురం ఎస్సీ కాలనీలో యస్.ఐ నూతక్కి నరహరి యువత. విద్యార్థినీ విద్యార్థులు. గురించి తల్లిదండ్రులకు అవగాహన గురించి విలువైన ప్రాణాల్ని సంరక్షించుకోవాలని వివరించారు. సుఖమయమైన జీవితం అనే అంశంపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ రోడ్లపై ఎడమవైపునే ప్రయాణం చేయాలని, అతివేగం అనర్ధదాయకమని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని. హెల్మెట్ ధరించాలని ప్రయాణం చేస్తున్నప్పుడు సెల్ఫోన్ వాడకాన్ని నిషేదించాలని లైసెన్సు లేని ప్రయాణం క్షేమకరం కాదని18 సంవత్సరాలు నిండిన యువతకు మాత్రమే తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని అన్నారు. ప్రమాదం జరగడం కన్నా ముందు వాటిని ఎలా అరికట్టాలో క్షుణ్ణంగా తెలుసుకొని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు. నియమాలు పాటించడం వల్ల ప్రమాదాన్ని నివారించవచ్చని అన్నారు. మద్యపానం సేవించి మత్తు పదార్థాలు సేవించడం క్షేమకరం కాదని తెలిపారు.

# దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ర్యాగింగ్ కలకలం

**– గంజాయి మత్తులో ఎస్సీ విద్యార్థులపై వీర విహారం**
**– బీసీ హాస్టల్లో కొట్టి ,కరెంట్ షాక్ పెట్టి సెల్ ఫోన్ లో చిత్రీకరణ**
**– చంపుతామని విద్యార్థులకు బెదిరింపులు**
**– తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు**
**– డిఎస్పి జగదీష్ వెల్లడి**
**– పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ వద్దకు తరలివచ్చిన జనం**



**దాచేపల్లి , మేజర్ న్యూస్ :**

దాచేపల్లి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రీనగర్ గ్రామంలోని ఎస్సీ మాదిగ కులానికి చెందిన సిక్క సైదులు కుమారుడు సిక్క అఖిల్ వయస్సు (16), కొమ్మవరపు రమేష్ కుమారుడు ప్రవీణ్ కుమార్ వయస్సు (16 ), విద్యార్థులను గురువారం నారాయణపురం లోని రామకృష్ణ థియేటర్ పక్కన ఉన్న బాలుర వసతి గృహానికి ఆరుగురు విద్యార్థులు తీసుకెళ్లి గంజాయి మత్తులో విద్యార్థులను చితకబాది కరెంట్ షాక్ పెట్టిన సంఘటన శనివారం సోషల్ మీడియా గ్రూపులలో వైరల్ అయింది . విద్యార్థులు తల్లిదండ్రులు దాచేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో గురజాల డిఎస్పి జగదీష్ ఆరుగురు విద్యార్థులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది . సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పి జగదీష్ మాట్లాడుతూ , ఒక చిన్న ప్రేమ వ్యవహారాన్ని మనసులో పెట్టుకొని ర్యాగింగ్ అనే పేరుతో నవోదయ డిగ్రీ కాలేజీ లో చదువుతున్న నరేంద్ర (వడ్డెర ) , నవోదయ డిగ్రీ కాలేజీలో చదువుతున్న వర్మ నాయక్ (భట్రుపాలెం ), భుక్యా చరణ్ నాయక్ , భుక్యా సంతోష్ నాయక్ , భుక్యా యేసు రాజు నాయక్ , వినయ్, ఆరుగురు విద్యార్థులు ఇంటర్ చదివే ఇద్దరు విద్యార్థులను ప్రేమ వారాన్ని మనసులో పెట్టుకొని గంజాయి మత్తులో ర్యాగింగ్ అనే పేరుతో విద్యార్థులను ఘోరంగా కొట్టి, చిత్రహింసలు చేసి, కరెంట్ షాపులకు గురి చేసారని, తెలిపారు . బలంగా వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని చట్టానికి ఎవరు చట్టం కాదని తప్పు చేసిన వారిపై శిక్ష కచ్చితంగా పడుతుందని ఎటువంటి ఆందోళన అవసరం లేదని విద్యార్థులకు న్యాయం చేస్తామని డిఎస్పి జగదీష్ తెలిపారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వహించిన బాలురు వసతిగృహానికి వార్డెన్ గా పనిచేస్తున్న మోదుకూరు దీపికాను వెంటనే సస్పెండ్ చేయవలసిందిగా విద్యార్థుల సంఘ విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారువిలేకరుల సమావేశంలో ఎస్సైలు పాపారావు, సౌందర్య రాజన్ పాల్గొన్నారు.

# నేడు టీడీపీ విస్తృతస్థాయి సమావేశం

**తెనాలి, మేజర్ న్యూస్:** తెనాలి నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశం చెంచుపేట అలపాటినగర్ లోని రత్న పార్చున్ ఫంక్షన్ హాలులో జరుగుతుందని ఆ పార్టీ వర్గాలు శనివారం వెల్లడించాయి. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ లు పాల్గొంటారని చెప్పారు.

# నేడు కాకతీయ కో ఆపరేటివ్ సొసైటీ సమావేశం

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ది కాకతీయ మ్యూచువల్లి ఎయిడెడ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ తెనాలి సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్లు సెక్రటరీ కె ఝాన్సీలక్ష్మి తెలిపారు. సమావేశానికి సొసైటీ ఛైర్మెన్ దావులూరి కాంతారావు అధ్యక్షత వహించనున్నారు. సమావేశంలో ఎజెండాలోని అంశాలపై చర్చ జరగనుంది. రాబోయే కాలానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– మలేరియా అధికారి ఎ.శ్రీమన్నారాయణ**




**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా అధికారి ఎ.శ్రీమన్నారాయణ అన్నారు. మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరులో శనివారం నిడమర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మలేరియా సబ్ యూనిట్, మంగళగిరి వారి ఆధ్వర్యంలో ఇంటింటా జ్వరం కేసుల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నివాస గృహాల్లో దోమల అభివృద్ధి ప్రదేశాలను ధ్వంసం చేశారు. జ్వరాలతో బాధపడే పలువురిని ఇంటి దగ్గర కాకుండా ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేశారు. ప్రజలు జ్వరాల భారిన పడుకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మైకు ద్వారా ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మలేరియా అధికారి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ...వర్షాకాలంలో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇంటి ఆవరణలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్, మలేరియా అధికారి రామరాజు, సూపర్ వైజర్ లు సాగర్, సైదులు తో పాటు మలేరియా సిబ్బంది, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# సిపిఐ పల్నాడు జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**వినుకొండ మేజర్ న్యూస్ :** 2025 ఆగస్టు 7,8 తేదీలలో వినుకొండలో జరిగిన సిపిఐ పల్నాడు జిల్లా రెండవ మహాసభలలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. రెండవసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఎ. మారుతి వరప్రసాద్ ఎన్నిక కాగా ఆయనకు అభినందనలు తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా రెండవ మహాసభలు 7,8 తేదీలలో నిర్వహించడం జరిగిందని 8వ తేదీ మహాసభలో చర్చల అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం నాడు జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శిగా ఎ.మారుతీ వరప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శులుగా షేక్ హుస్సేన్, కాసా రాంబాబు లను 58 మంది కౌన్సిల్ సభ్యులుగాను 17 మంది కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవ ఎన్నిక జరిగిందన్నారు. ఈ మహాసభ సందర్భంగా జిల్లాలోని అనేక సమస్యల పై చర్చించి తీర్మానాలు చేయడం జరిగిందన్నారు. 1. దశాబ్దాల కలగా మిగిలిపోయిన వరికపూడి శల ప్రాజెక్టును తక్షణమే నిర్మించి పల్నాడు ఎగువ ప్రాంతం వెల్దుర్తి, దిగు ప్రాంతాలైన దుర్గి,బొల్లాపల్లి, కారంపూడి, పుల్లలచెరువు తదితర మండలాల ప్రజలకు సాగు త్రాగునీరు అందించాలని, 2. పల్నాడు ప్రాంతంలో సరస్వతీ, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీల నిర్మాణం కొరకు రైతుల వద్ద తీసుకున్న వందలాది ఎకరాల భూములు ఆ ఫ్యాక్టరీలు కట్టకుండా పడావుగా పడి ఉన్నాయని ఫ్యాక్టరీలు నిర్మాణం చేపట్టి రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆ ఫ్యాక్టరీలలో ఉద్యోగాలు వెంటనే కల్పించాలని అలాకాని ఎడల ఆ భూములను తిరిగి రైతాంగానికి అప్పగించాలని మహాసభ తీర్మానించింది, 3. నాగార్జునసాగర్ కెనాల్ ఎడ్లపాడు, పసుమర్రు మేజర్ కాలువలను పొడిగించాలని ఆ ప్రాంత కాలువ చివరి భూములకు నీరు అందించాలని, 4, కార్మిక చట్టాలను అమలు చేయాలని కనీస వేతనాలు 35 వేల రూపాయలు చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది, 5. సాగర్ డ్యాం అంతర్భాగం పూడికతో నిండి ఉన్నందున 300 టీఎంసీలు స్టోరేజీ ఉండవలసిన నీరు 250 టీఎంసీలు కూడా ఉండనటువంటి పరిస్థితిలో పూడిక తీసివేత వెంటనే చేపట్టి నీటి స్టోరేజీసామర్థ్యం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. ఉలవలపూడి రాము, మహంకాళి సుబ్బారావు, పిన్నబోయిన వెంకటేశ్వర్లు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు 21వ డివిజన్ తెదేపా కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 21వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని శనివారం కోలాహలంగా ప్రారంభమైంది. డివిజన్ అధ్యక్షుడు మస్తాన్ వలి (నన్నే) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ, "ఈ కార్యాలయం కేవలం ఒక భవనం కాదు. ఇది ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితమైన సేవా కేంద్రం. ప్రతి కార్యకర్త, ప్రతి అభిమాని ఇక్కడి నుంచి ప్రజల కష్టాలను ఆలకించి, వాటికి పరిష్కారం చూపేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారు" అని అన్నారు. గత పదేళ్లుగా అభివృద్ధికి దూరమైన ఈ ప్రాంతానికి ఇప్పుడు తాము అండగా ఉంటామని, ప్రజల కోసం, అభివృద్ధి కోసం, పారదర్శక పాలన కోసం కృషి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఈ డివిజన్ లో మురుగునీటి కాల్వల శుభ్రత, కొత్త పైపులైన్ల ఏర్పాటు ద్వారా మంచి నీటి పారుదల సమస్యలకు శాశ్వత పరిష్కారం, వీధి దీపాలు, ఆధునిక లెడ్ లైట్ల ఏర్పాటుతో రాత్రివేళల్లో గంజాయి బ్యాచ్ ఆగడాలు తగ్గించగలిగాము. పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించామని , ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు వెనక్కి తగ్గబోమని, గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో



పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ 21వ డివిజన్ తెలుగుదేశం పార్టీకి బలమైన డివిజన్ గా తయారయ్యి, ప్రజలకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కంచర్ల సాంబశివరావు, మల్లెల మూర్తి, మస్తాన్ వలి, గాలేటి బాబు, మల్లెంల మూర్తి, బడే మస్తాన్ వలి, గౌస్ పీర్లు, చంటి, జాహేదా, పుష్ప ,జాన్ సైదా, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ఆధ్యాత్మికతకు సమాన ప్రాధాన్యత: ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లుగా, మన సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షించడానికి కూడా తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి అన్నారు. నియోజకవర్గంలో రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో, బృందావన్ గార్డెన్స్ లోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని పునఃస్థాపించేందుకు ఆలయ కమిటీ అంగీకరించింది. ఈ నేపథ్యంలో, నూతన ఆలయ నిర్మాణానికి ఆమె శనివారం భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ "గత కొన్ని నెలలుగా గుంటూరు పశ్చిమలో అనేక అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేశాం. రోడ్ల విస్తరణ, మెరుగైన డ్రైనేజ్ వ్యవస్థలు, తాగునీటి సరఫరా లైన్ల విస్తరణ, ఆధునిక వీధి దీపాల ఏర్పాటు, శానిటేషన్ మెరుగుదల వంటి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. అభివృద్ధి పనులతో పాటు, మన ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటం తమ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కుందుల రోడ్డులో మున్సిపల్ స్థలంలో "కొత్త అయ్యప్ప స్వామి ఆలయాన్ని అన్ని సౌకర్యాలతో, విశాలమైన ప్రాంగణంతో త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తాం. ఇది భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని, ప్రశాంతతను అందిస్తామని గళ్ళా మాధవి అన్నారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్ మానం పద్మ శ్రీ, మరియు మానం శ్రీనివాస్ , గుర్రం ప్రసాద్,స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, నియోజకవర్గ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పిఠాపురం ఆడపడుచులకు రాఖీ కానుక పంపిన డిప్యూటీ సీఎం పవన్





- **పిఠాపురానికి చెందిన 1,500 మంది వితంతు మహిళలకు చీరలు పంపిణీ**
- **ఊహించని రక్షాబంధన్ కానుక**
- **ధన్యవాదాలు తెలిపిన ఆడపడుచులు**
- **రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో రక్షాబంధన్ కానుకల పంపిణీ**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అన్నా చెల్లెళ్ల పండుగ రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గానికి చెందిన సుమారు 1,500 మంది వింతతు మహిళలకు స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం రాఖీ కానుక పంపారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన జనసైనికుల ద్వారా ఈ కానుకలు పంపారు. వివిధ కారణాలతో భర్తను కోల్పోయిన వితంతువులకు సోదరుడిగా నేను ఉన్నాను అనే భరోసా కల్పించడంతో పాటు వారిలో ఆత్మస్థైర్యం నింపేలా, ప్రతి ఆడపడుచునూ గౌరవిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆయన స్థానిక నాయకులకు ఆదేశించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రక్షా బంధన్ కానుకగా పంపిన చీరలను పార్టీ నాయకులు, క్రియాశీలక సభ్యులు ఇంటింటికి వెళ్లి పవన్ కళ్యాణ్ తరఫున రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపి అందజేశారు. పిఠాపురం శాసన సభ్యుడిగా మాత్రమే కాకుండా, ఒక సోదరుడిగా, కుటుంబ సభ్యుడిగా ఈ కానుకలు పంపినట్టు తెలిపారు. ఊహించని రక్షా బంధన్ కానుకతో మహిళలు ఉద్వేగానికి గురయ్యారు. భర్తలను కోల్పోయిన తరువాత బంధువులు కూడా చిన్నచూపు చూస్తున్న తమను గౌరవిస్తూ.. అక్కచెల్లెళ్లుగా స్వీకరించి చీరలు పంపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి గొప్ప వ్యక్తి తమ నియోజకవర్గానికి శాసన సభ్యులుగా ఉండటం గర్వంగా ఉందన్నారు.


**అధినేత బాటలో పార్టీ నాయకులు**

సమాజానికి మంచి చేసే విషయంలో ఎల్లప్పుడూ జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాటలో నడిచే జనసేన పార్టీ నాయకులు, పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రక్షాబంధన్ కానుకల వివరాలు తెలుసుకుని, అధినేత స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో వితంతు మహిళలకు రక్షా బంధన్ కానుకలు పంపిణీ చేశారు. భర్తలను కోల్పోయిన మహిళలకు ఎలాంటి సమస్య వచ్చినా జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సంస్కృతికి ప్రతిబింబాలు ఆదివాసీలు

**ఆదివాసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి**

**గుంటూరులో ఘనంగా ఆదివాసీ దినోత్సవం**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆదివాసీలంటే సంస్కృతికి ప్రతిబింబాలని, వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నగరంలోని నాజ్ సెంటర్లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో గిరిజన పిల్లల విద్యాభివృద్ధికి రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లతోపాటు స్కాలర్ షిప్ లు అందించి ప్రోత్సహిస్తోందని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని కుటుంబాలకు ఇంటింటికీ ఉచిత వైద్యాన్ని తీసుకెళుతున్నట్లు చెప్పారు. గిరిజన సహకార సంస్థ ద్వారా వారి ఉత్పత్తులైన తేనె, పసుపు, కాఫీ పొడి వంటి వాటికి మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆవాస్ యోజన ద్వారా ఆదివాసీల గృహ నిర్మాణాలకు రూ. లక్ష అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నారని వెల్లడించారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307
ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116
విలేఖరులు కావలెను..
వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి